

# ముగ్గురు కొడుకులు

జెమినీ చిత్రము



Price Anna 1

# ముగ్గురు కొడుకులు

## నటీనటులు

★

| | | |
|---|---|---|
| కన్నాంబ | .... | గౌరి. |
| నాగేంద్రరావు | .... | సోమశేఖర్. |
| ఎం. కె. రాధ | .... | ప్రకాశము (పెద్ద) |
| శ్రీరాం | .... | రాము (పెద్ద) |
| గణేశ్ | .... | గోపాల్ (పెద్ద) |
| జానకి | .... | కమల (పెద్ద) |
| సుందరీబాయి | .... | కాంతం |
| సూర్యప్రభ | .... | ఛాయ |
| నారాయణరావు | .... | ఫిలిం ప్రొడ్యూసర్. |
| పండిట్‌రావు | .... | రామదాసు. |
| చంద్రబాబు | .... | మ్యూజిక్ డైరెక్టర్. |
| మద్దాల కృష్ణమూర్తి | .... | చెవిటిమనిషి. |
| సేతుమాధవన్ | .... | ప్రకాశము (చిన్నప్పుడు) |
| సుధీంద్ర | .... | గోపాల్ (చిన్నప్పుడు) |
| సుధాకర్ | .... | రాము (చిన్నప్పుడు) |
| హెచ్. కృష్ణమూర్తి<br>సీతారామన్ | } | ప్రొడక్షన్ అసిస్టెంట్లు. |



| | | |
|---|---|---|
| పి. సీత | .... | కమల చెలికత్తె. |
| రామచంద్రశాస్త్రి | .... | మాస్టరు. |
| వెంకట్ | .... | బార్-ఎట్-లా |
| బి. రామకృష్ణరావు | .... | మార్వాడీ. |
| కృష్ణప్ప | .... | అమీనా. |
| వి. టి. కల్యాణం | .... | రేసింగ్ టౌట్. |
| సరస్వతి | .... | సుశీల-పెద్ద. |
| మోహన్ | .... | ప్రకాశము కుమారుడు |
| రత్నపాప | .... | ప్రకాశము కూతురు. |
| ప్రేమకుమారి | .... | కమల (చిన్నప్పుడు). |
| బి. హెచ్. విజయరావు | .... | డాక్టరు. |
| బాలన్ | .... | పోలీస్-సబ్-ఇన్స్పెక్టరు. |
| ఇంద్రాసేన్ | .... | ఆఫీసు ప్రొప్రైటర్. |
| బిందు మాధవన్ | .... | ఫిలిం డైరెక్టర్. |
| రామనరసు | .... | ప్రొడక్షన్ మ్యానేజర్. |
| వి. పి. బలరామన్ | .... | పోలీసు కాన్స్టేబిల్. |
| వేలాయుధం | .... | పాత ఇనుపసామానుల వ్యాపారి. |
| టి. ఎస్. బి. రావు. | .... | జట్కాబండివాడు. |
| సంపత్ కుమార్ | .... | సురేష్. |
| ముత్తుకృష్ణారెడ్డి | .... | పాలవాడు. |
| పద్మనాభరావు. | .... | రౌడీ విద్యార్థి. |

# THE THREE SONS

## (SYNOPSIS)

Somasekhar, Manager in the office of a wholesale rice merchant, leading a happy life with his wife, three sons and a daughter, ordered by his proprietor to prepare false accounts, resigns his job. He tries in vain to secure a job elsewhere and suffers many difficulties. His house is brought to auction. He prostrates at the feet of his old proprietor to restore him to his post but is driven out mercilessly. All the fair means to eke a livelihood failing, he turns a thief.

Years pass by. The eldest son Prakasam, with his wife and children lives separately. The second son Gopal devoted to his wife lives in Bombay. The daughter Susheela is married and joins her husband at Bombay. The youngest son Ramu alone stays with his parents. He is in love with Kamala, his classmate and the daughter of Banker Ramadass.

Prakasam, being luxurious and extravagant, falls short of money and approaches his father for financial help. Somasekhar chides him but at the same time with a view to help him commits theft in the house of Ramadass. He is caught by no other than Ramu himself who is present there for the birthday celebration of Kamala. Ramu manages to take the crime on himself and goes to prison.

Somasekhar's mind suffers tortures. He writes letters to the official authorities admitting himself guilty of the crime and commits suicide.

Ramu is released from prison and returns home. Unable to stay in the town he takes leave of his mother, goes to Madras and joins a film studio as an actor on a salary of Rs. 1 500/- a month. He sends Rs. 1000/- to his brother Prakasam so that their mother may be looked after comfortably. Prakasam uses the money for his own and deceives his mother.

The mother is always thinking of Ramu. Prakasam brings her to his house. His wife Kantham illtreats her. Prakasam is also harsh towards her. She goes to Bombay to her second son Gopal. There also she is illtreated by her daughter-in-law. From there she goes to her daughter's house. The son-in-law does not permit her to stay even a day in his house. She comes back to her old house but has no peace of mind. Almost mad, she walks out of the house in thunder and storm. She faints at a temple entrance and is removed into the interior. There she stays as a devotee doing some service.

Meanwhile Kamala comes to know that Prakasam has deceived his mother. She sends a telegram to Ramu who comes and meets his mother in the temple in a neglected state. He is all rage against Prakasam and deals him blows. The mother interrupts and pacifies Ramu. Ramu's marriage with Kamala is celebrated. Mother blesses the children.



శ్రీ

# ముగ్గురు కొడుకులు

## (కథాసారాంశము)

ఒక బియ్యపువర్తకుని యొద్ద మ్యానేజర్ ఉద్యోగం చేస్తూన్న సోమశేఖర్, భార్య, నలుగురుబిడ్డలతో సంతోషంగా జీవితం గడుపుతూ వుంటాడు. ఒకనాడు అతని యజమాని దొంగలెక్కలు వ్రాయమంటే సోమశేఖర్ ఒప్పుకోక తన వుద్యోగానికి రాజీనామా పారేస్తాడు. తరువాత ఎక్కడ ప్రయత్నంచేసినా పనిదొరకక కష్టపడతాడు. అతని ఇల్లు యేలానికి రాగానే వేరే ఉపాయం లేక పాతయజమాని కాళ్లపైబడి ఉద్యోగమిమ్మని బ్రతిమాలుతాడు కాని అతడు కనికరం లేక వెళ్లగొడతాడు. న్యాయానికి కట్టుబడితే ప్రపంచంలో బ్రతకడానికి వీల్లేదని సోమశేఖర్ దొంగవృత్తిలో పడిపోతాడు.

ఇలా సంవత్సరాలు గడచిపోతాయి. పెద్దకుమారుడు ప్రకాశం ఆలుబిడ్డలతో వేరేకాపురముంటాడు. రెండవవాడు గోపాల్ పెళ్లామే గతియని బొంబాయిలో సుఖంగావుంటాడు. ఆడబిడ్డ సుశీలకూడా పెండ్లాడి బొంబాయికి మొగుడిదగ్గరి కెళ్లిపోతుంది. చిన్నకుమారుడు రాముమాత్రం తల్లిదండ్రులతో వుంటాడు. వాడు చిన్నప్పటినుంచి బ్యాంకర్ రామదాసు కూతురైన కమలను ప్రేమిస్తూంటాడు,

ఇలా వుండగా అలక్ష్యంగా ఖర్చుపెట్టడానికలవాటు పడిన ప్రకాశానికి డబ్బిబ్బంది కలిగి తండ్రిని డబ్బుకోసమని బతిమాలుతాడు. సోమశేఖర్ వాడిని మందలిస్తూ డబ్బుకోసం రామదాసుగారింట్లో దొంగతనం చేస్తాడు. కమల పుట్టినరోజు పండక్కని రామదాసుగారింటి కొచ్చిన రాముయే దొంగను పట్టుకుంటాడు. తండ్రిని తప్పించడానికి చోరీ అస్తితోకూడా రాము పోలీసువాళ్ళకు పట్టుబడి జైలుకుపోతాడు.

తాను చేసిన నేరానికి కొడుకు శిక్ష అనుభవిస్తూంటే సహించుకోలేక సోమ శేఖర్, అధికారులుకు నిజం తెలియజేసి ఆత్మహత్య చేసుకుంటాడు. రాము విడుదలై ఇంటికి చేరుకుంటాడు.

ఆ వూళ్లో వుండటానికిష్టంలేక రాము మదరాసుకెళ్ళి అక్కడో సినీమా కంపెనీలో రూ. 1500-0-0 జీతానికి అక్టుచేయడాని కొప్పుకుంటాడు. రూ. 1000/- తల్లికోసమని ప్రకాశం పేరిట పంపుతాడు. ఆ డబ్బంతా సొంతానికి వాడుకుని ప్రంకాశం తల్లిని మోసం చేస్తాడు,

ప్రకాశం తల్లిని తనయింటికి తీసుకొస్తాడు. ప్రకాశం భార్య కాంతం అత్తగారిని ఎప్పుడూ పొడుపుమాటలాడుతూ వుంటుంది. దీనికి తోడుగా ప్రకాశం కూడా తల్లికి నొప్పికలిగేట్టు మాట్లాడగా ఆమె తన రెండవకుమారుడైన గోపాల్ దగ్గరికి బొంబాయి కెళ్లిపోతుంది. అక్కడకూడా అవమానం పొంది కూతురింటి లోనైనా నాలుగురోజు లుందామని పోగా ఒక్కనిమిషంకూడా తనయింట్లో వుండ టానికి వీలులేదని అల్లుడు కసురుకుంటాడు. నలుగురుబిడ్డల్ని కనికూడా పలుకరించే వారులేక పోయినందుకు కుమిలి తల్లి బొంబాయివిడిచి తిరిగి వూరికొస్తుంది.

ఇంటిలో మనస్సుకు శాంతిలేక ఆవిడ బ్రతుకు అంధకారమయమై పోతుంది.

జడివానలో పిచ్చిదానిలా వీధులెంబడి పోతూ కోవెలగుమ్మంలో స్మృతి తప్పి పడిపోతుంది. అక్కడున్నవారు జాలికలిగి లోపలికి తీసుకెళ్లుతారు. ఆవిడ దైవ సన్నిధిలో సేవజేస్తూ వుంటుంది.

కమల ప్రకాశం చేసిన మోసాన్ని తెలుసుకుని వెంటనే రమ్మని రామూకు టెలిగ్రామిస్తుంది. రాము దిగులుపడి వెంటనే బయలుదేరి వస్తాడు. తన తల్లికైన గతి కళ్లారచూస్తాడు, దానికంతటికీ కారణం తన అన్నే అని తెలిసి ప్రకాశాన్ని కొడతాడు. ఈలోగా తల్లి అక్కడికొచ్చి రామును మందలిస్తుంది..

రాము, కమల ఇద్దరికీ పెళ్లి జరుగుతుంది.

తల్లి బిడ్డల్ని ఆశీర్వదిస్తుంది.



# ముగ్గురు కొడుకులు-పాటలు

## 1. బ్యాక్ గ్రౌండ్ పాట

జగమున ధనమేసాధనము।
చెడునడవడికదియేకారణము జగ॥

జ్ఞానము సంస్కృతికలిగియు అకటా
గంజికే గతిమాలినవారెందరో!
మానము, శీలము, పేదతనానికే
బలిజేసినవారెందరో॥ జగ॥

దొంగలెక్కలువ్రాయ నిరాకరించిన నీతిపరుడు.
దోపిడిదొంగగా మారునే।
కన్నబిడ్డలపై మమకారమున
కానిత్రోవలకు తెగబడదే జగ॥

## 2. పాటకచ్చేరి

ప॥ నిన్ననపనియేమిరా-నాసామీ-
పెన్నిధివనుకొన్న నానేరమునకు-నే॥ నిన్నన॥

అ॥ ప॥ మన్ననలావంక-మాటలునావంక
వన్నెల సింగారి-వయ్యారివని తెలిసి॥ నిన్నన॥

చ॥ నగలాశించితినా-వేవేలు నాణెములడిగితినా
నగుమోము శ్రీ కంచి-గరుడసేవనుకొన్న
మొగమోటమే నన్ను ముంచిమోసగింప॥ నిన్నన॥

## 3. కమల (తోటలో)

పూలతోటలోన-ఎలమావికోనలోన-
పూలతోటలో-ఆనందముగా-ఆటలాడుదాన-
మనసారగనే ఏలపాటతో ఆనందముగా-ఆటలాడుదాన॥
ఓ విన్నాణివే-విరిసితివేమే-విరిజాజీ!
ఓహో! తేటిపాటల వలపులలో మురిసితివేమే॥ పూల॥

చల్లగాలిలో మల్లెపూల ఉయ్యాల లూగుదాన।
బాలవల్లిరో-ఆలనలేదా। ఏలా?
వన్నెచిన్నెల ఎలమావిచేకొనలేదా.
అందించెదనే-ఆశ్రయమిదిగో॥

## 4. కమల పాట

ఏదీ దారి – ఇక ఏదీ దారీ
రాముని త్యాగమునే గమనించే వారేరీ।
ఆశారేఖ కనరాదే లోకాన॥
ప్రేమకిదే ఫలమా – విధికే నాపై చలమా॥

## 5. బిచ్చగానిపాట

కాలవాహినీతరంగములలో గాలిపడవరాజీవి।
సుడిగాలిపడవరా జీవి।
తాలిమిచుకాను పీలుగబట్టి దాటిపోవరా ఏరు జీవా-
దాటిపోవరా ఏరు–కాలమహిమరా జీవా-
ఇది కాలమహిమరా జీవా-కలికాలమహిమరా॥
కాలముచాలనివేళ-తనశీలముగవ్వకు చెల్లదురా-
మేలికాలమున మెట్టినదెల్లా మేలిమిబంగారగురా
మన్నే మేలిమి బంగారగురా-
పామరాత్ముడును పండితుడగురా-పగవాడును పరమాప్తుడురా॥ కా
పొగడిన తెగడిన బొందికేగాని తగలవురా జీవాత్మునకు।
ఏటగొట్టుకొనివచ్చిన కట్టెలు ఎవరికెవరురా జీవా॥
నట్టేటగొట్టుకొని వచ్చినకట్టెలు ఎవరికెవరురా జీవా॥
పరులనమ్మి చెడిపోవకు నీలోపరాత్పరుని మదినమ్ముమురా॥ కాల



## 6. కమల

పున్నమచందురుడా! నా సందేశమందింపవా।
ప్రియుడెందున్నగొనిరావా॥
వెన్నెలరేరేడా–సన్నిధినే ననుమన్నించెనే
నీ సన్నిధినే నను నమ్మించెనే-మరిమోమేచూపకపోనేలా॥ పున్నమ॥
చల్లనైనదొరవే-భువినెల్లరిసుఖమీవే.
నన్నిటువే చెదవేలా-వెన్నెలా!
అందాలరాజీపు డెందుండెనో-దయతో వేవేగమెకొనిరావా॥ పున్నమ॥

## 7. రాము

భారతీయ గీతిపాడరా-మనజాతి జయగీతి॥ భార॥
గాంధీ గౌతమత్యాగ మహాత్ములకన్న జననీమనధాత్రీ॥ భార॥
సత్యం అహింసావ్రతం-ఇలలో-
శాంతిసందేశమె చాటి-మేటి-
విశ్వసహోదరప్రేమభావన
విద్యాజ్యోతి వెలయించే॥ భార॥

## 8. బ్యాక్‌గ్రౌండ్-పాట

నవమాసములుమోసి-నానాశ్రమలకోర్చి
కని, మలమూత్ర పంకమునదోగి॥
తన జీవనాళరక్తమును స్తన్యంబిచ్చి
తన సౌఖ్యమంతయు ధారబోసి॥
లాలించి, పాలించి జోలపాడిన తల్లి
ఆనందమయమూర్తియైన తల్లి॥
తనకన్నకొడుకులే తనుతెగనాడగా
ఆతల్లి పడుబాధలరయతరమే॥

## 9. బ్యాక్ గ్రౌండ్ పాట

అమ్మా అమ్మాయని పిలచినదెల్లా
వమ్మేయనినేడు తెలిసెగదా
ఇమ్మహిలోన తల్లియుపిల్లలు
ఎవరికివారేయని తెలిసెగదా
తనయులతన్నిటు తరుముటకా
తల్లి, కని మమకారాన పెంచినది.
పావనతీర్థముల్, క్షేత్రములెల్ల
తల్లిపాదధూళికిని సరియగునా
విశ్వమెల్లా మాతృ భిక్షయెరా
నీ ప్రాభవహేతువే తల్లియెరా
ఎన్ని చదివినను ఫలమేమి
నీ కన్నతల్లి ఇటు వెతపడగా ॥

## 10. డాన్సు పాట

అరఘు రాముని-లావణ్యరేఖ-
వర్ణింప నాతరమా-అమ్మా ॥
కమ్మతావి విరజిమ్మురాజీవము-వాని
కాలికేకొఱగాదే-కేలికిసరియౌనే శ్రీ ॥
అమరిన ఆ పటు జానుజంఘకు-వాని
అక్షయతూణీరమే సాటిగా।
తొడిగిన చిరుకావి-నడుము, నడయు
కంటే-మనసుతానే మురిసిపోవునే ॥
ఒరపు పేరురము-ధరణిపరిమితము।
వరముకంధరము-దరముసుందరము।
మీరుభుజయుగళి-మేరునగమునరి।
తేరిచూడ-పదివేలు కన్నులుచాలవు ॥



## ముగ్గురు కొడుకులు.

### జెమినీ....చిత్రము.

| | | |
|---|---|---|
| థ | .... | జెమినీ కథాశాఖ. |
| ూటలు, పాటలు | .... | (కవితాకళానిధి) బలిజేపల్లి లక్ష్మీకాంతకవి. |
| ైలాగ్ డైరెక్షన్ | .... | బి. హెచ్. విజయరావు. |
| అసిస్టెంటు డైరెక్టర్ | .... | ఆర్. శ్రీనివాసన్. |
| ంటిన్యూయిటీ | .... | కె. ఎస్. మూర్తి. |
| (సంగీతము) | | |
| ైరెక్షన్ | .... | పి. ఎస్. అనంతరామన్. |
| సహాయకుడు | .... | కె. వెంకట్రామయ్య. |
| సూపర్ విజన్ | .... | ఎమ్. డి. పార్థసారథి. |
| ృత్యములు | .... | జయశంకర్ నాయక్. |
| ర్కెస్ట్రా | .... | జెమినీ. |
| ేకప్ | .... | సహా దేవరావ్-ఎస్. తప్కిరే. |
| సహాయకులు | .... | బి. రామకృష్ణరావు.<br>పి. సి. సి. పిళ్ళె.<br>వి. నరసింహరావు.<br>పి. ఎం. వేలాయుధం. |
| ళాదర్శకత్వము | .... | ఎం. ఎస్. జానకిరాం. |
| సహాయకుడు | .... | పి. ఆర్. ఎస్. స్వామి. |
| ంగనిర్మాణము | .... | పి. ఆర్. ఎస్. స్వామి. |
| సహాయకుడు | .... | జి. ఆర్ముగం. |

| | | |
|---|---|---|
| రంగచిత్రీకరణ | .... | జె. జ్ఞానాయుధం.<br>ఎం. సహాదేవన్. |
| తోట అలంకారము | .... | ఇంద్రాసేన్. |
| రంగాలంకరణ | .... | ఎన్. త్యాగరాజన్.<br>కె. పి. శంకరన్‌కుట్టి.<br>ఎన్. జె. కన్నయ్య. |
| వస్త్రాలంకరణ | .... | ఎన్. శ్రీరాములు నాయుడు.<br>టి. ఎన్. రామమూర్తి.<br>ఎన్. ఎస్. బాలకృష్ణన్. |
| ఛాయాగ్రహణము | .... | ఎమ్. నటరాజన్. |
| సహాయకులు | .... | ఎస్. ఎస్. నాధన్-కృష్ణస్వామి. |
| లైటింగ్ | .... | వి. నాగరాజన్. |
| సహాయకుడు | .... | వి. మునిస్వామి. |
| స్టిల్సు | .... | ఆర్. సోమసుందరం. |
| శబ్దగ్రహణము | .... | శ్యామ సుందర్. |
| సహాయకులు | .... | డి. జయరామన్-ఎన్. రఘునాధన్. |
| రికార్డింగు | .... | ఆర్. సి. ఎ. సౌండ్‌సిస్టం. |
| ఎడిటింగ్ | .... | ఎన్. ఆర్. కృష్ణస్వామి. |
| సహాయకులు | .... | ఎం. ఎస్. పి. హరన్-ఏ. పరమశివన్. |
| ప్రోసెసింగ్ | .... | వి. రామస్వామి. |
| సహాయకులు | .... | ఆర్. రంగస్వామి-వి. రాధాకృష్ణన్. |
| స్టూడియో | .... | జెమినీ. |

డైరెక్టర్:

నాగేంద్రరావు.